

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

నెల్లూరు :అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోగల గర్భిణులు, తల్లులు, 0-6 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టిసారించేలా వారి ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, సిడిపిఒలు, అసిస్టెంట్ సిడిపిఒలతో సమావేశం నిర్వహించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, తల్లులు, 0-6 ఏళ్ల పిల్లల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతి, లక్ష్యాలపై సెక్టార్ వారీగా ప్రాజెక్ట్ వారీగా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ మాట్లా డుతూ, ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో గల గర్భవతులు, తల్లులు, పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేన సుజన, సిడిపిఒలు, అసిస్టెంట్ సిడిపిఒ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

మేఘం కురిసెను..!

19 మండలాల్లో వర్షాలు - రైతుల్లో ఆనందం

తీవ్రమైన వర్షాభావ పరిస్థితులున్న నేపథ్యంలో సోమవారం రాత్రి నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలు రైతుల్లో ఆనందం కలిగిస్తోంది. అల్పపీడనం సందర్భంగా ఓ మోస్తరు నుంచి భారీగా 19 మండలాల్లో కురుస్తున్నాయి. నెల్లూరు నగరంలో భారీ వర్షాలకు రోడ్లు పొంగిపొర్లాయి. పిల్లకాలువలు, డ్రెయినేజీ నీరు రోడ్లపైకి వస్తోన్నాయి. మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఒక్క రోజులో ఇప్పటి వరకు 33.5 మిమి కాగ, నెలలో 135.5 మిమి నమోదయ్యింది. జిల్లా సాధారణ వర్షపాతం 1080 మిమి.కాగ 51.5 మైనస్ వర్షపాతం ఉంది. ఈ నెలలో వర్షాలు కురిసిన సాగు, తాగునీరు తగ్గుతుంది.లేదంటే కరువు విలయతాండవం చేస్తుంది.



నెల్లూరు నగరంలో డ్రైనేజీ కాలువ పొంగుతోన్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అల్పపీడనం కారణంగా జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం నుంచి జిల్లాలోని పలు మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు ముగుస్తున్నా జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. జిల్లా సాధారణ వర్షపాతం 1080 మిమి. ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. ప్రస్తుతం 51 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సోమశిల, కండలేరు జలాశయంలో నీటి నిల్వలు భారీగా తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు నారుమళ్లకు నీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. సోమవారం ఉదయం నుంచి సోమశిల ప్రాజెక్టు నుంచి నారుమళ్లకు నీరు విడుదల చేశారు. ప్రతి రోజు 1200 కూసెక్కులు పదిరోజులు విడుదల చేయనున్నారు. కండలేరు, ఇతర ప్రాంతాల్లో రైతులకు సాగునీరు వస్తుందా లేదా అనే అనుమానాలున్నాయి. ఐఎండి తీర్మానం మేరకు ఈ నెలలో అల్పపీడనం వల్ల భారీగా వర్షాలు వచ్చి, రైతులకు నీరు ఇవ్వగలమని ఆశిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తోన్న వర్షాల వల్ల సోమశిల, కండలేరు జలాశయంలోని నీరు చేరుతాయని భావిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి 19 మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరంలో కుండపోత వర్షం కురిసింది. నగరంలోని డ్రెయినేజీలు, కాలువలు, పంటకాలువలు పొంగాయి. మున్సిపల్ కమిషనర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, ప్రజలను ఆదుకోవాలని. పూడికలు తీసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారు..

19 మండలాల్లో వర్షాలు..!

అల్పపీడనం కారణంగా 38 మండలాల్లో 19 మండలాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి వర్షాలు పడుతున్నాయి. మంగళవారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఇందు కూరుపేటలో 157 మిమి. విడవలూరు 121, నెల్లూరు రూరల్ 107, కొడవ లూరు 94. నెల్లూరు నగరం 90, మనుబోలు 82,, ముత్తుకూరు 80, తోటపల్లి గూడూరు 78, బుచ్చి రెడ్డిపాళెం 66, సైదాపురం 54వ, వెంకటాచలం, 53, కోవూరు 48, పొదలకూరు 40, బోగోలు 40, దగదర్తి 37, అల్లూరు 35, రాపూరు 21, ఆత్మకూరు 17, సంగం 13 మిమి వర్షపాతం నమోదైయింది. ప్రస్తుతం కురుస్తోన్న వర్షాలతో ప్రజల్లోనూ, రైతుల్లో ఆనందం వ్యక్తమ వుతోంది. ఈ ప్రబావం ఇలా ఉంటే నదులు, చెరువుల, ప్రాజెక్టుల్లో భారీగా నీరు చేరుతుందని తెలుస్తోంది.

గొలగమూడి రోడ్డుపై భారీగా వరద నీరు ప్రవాహం

సముద్ర తీర ప్రాంతంలో అలల ఉధృతి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

మత్స్యశాఖలో సంస్కరణలు

ప్రజాశక్తి-నెల్లూరు :మత్స్యకార రంగంలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు తెలిపారు. మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఓఎన్జిసి పైప్ లైన్ తవ్వకాలతో జీవనోపాధి కోల్పోయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలకు చెందిన మత్స్యకారులకు నష్టపరిహారాన్ని సిఎం అందజేశారు. ఈ నష్టపరిహారాన్ని బటన్ నొక్కి జీవనోపాధి కోల్పోయిన వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాలు నుంచి వర్చువల్ గా తిరుపతి ఎంపి గురుమూర్తి, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, సుళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ హాజరయ్యారు. ఎపి ఫిషరీస్ కార్పొరే షన్ చైర్మన్ అనిల్ బాబు, ఎన్ డి సి సి బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మత్స్యశాఖ అధికారులు నాగేశ్వరరావు, రంగనాథ్ బాబు, ఎస్ శ్రీనివాసులు, మెరైన్ జెడి వెంకటేశ్వరరావు ఉన్నారు.

పాఠశాలకు డ్రమ్ములు అందజేత

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల 2001-02 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి సంగా సురేష్ మంచినీటి డ్రమ్ములను అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావుకి అందజేశారు. విద్యార్థులకు మంచినీటి అవసరాల కోసం నాలుగు స్టీల్ డ్రమ్ములను ఇచ్చారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాధవరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమన్నారు. అడిగిన వెంటనే డ్రమ్ములను సమ కూర్చిన సంగా సురేష్‌కు హెచ్ఎం, ఉపాధ్యా యులు అభి నందనలు తెలిపారు.

వివిధ స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ప్రధానోపాధ్యాయులు మాధవరావు కోరారు. ఉపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు, కొండయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చేసిన హామీని అమలు చేయాలని, లేని పక్షంలో డిసెంబరు 15వ తేదీన తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ వాచ్చరించింది. మంగళవారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమానవేతనం అందజేయాలని కోరుతూ రెండో రోజు కలెక్టరేట్ వద్ద ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని చెప్పిన వాగ్ధానాన్ని అమలు చేయకపోవడం దారుణమన్నారు. మున్సి పల్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా, ఆప్కాస్‌లో చేర్చడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితులు గిరిజనులైన మున్సిపల్ కార్మికులను మోసం చేయకుండా, ఇచ్చిన హామీని వాగ్దానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి అశోక్, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుజాతమ్మ, దేశ మూర్తి, కొండమ్మ, వజ్రమ్మ, పరుసు జేమ్స్, బాబు, భాగ్యమ్మ, శ్రీనివాసులు లోకేష్, దానియేలు ఉన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాలి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న వర్షాలకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏలాంటి విపత్కర పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ప్రధాన అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మోటార్ల సహాయంతో తోడివేయాలని ఆదేశించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి..

నెల్లూరు అర్బన్ :తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసు కుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజలు ఏ ప్రాం తంలోనైనా ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే వెంటనే అధికారులకు, ఆయా ప్రాం తాల్లోని ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

నెల్లూరు సిటీ : జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ సూచించారు. టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలందరూ... ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాకి వర్షాలు ఉన్న నేపథ్యంలో...లోతట్టు, ముంపు ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన ఆదేశించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ సూచించారు.

విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరులో భారత మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు స్థలం అనుమతి ఇవ్వాలని సబ్ కలెక్టర్ కార్యాల యం సూపరింటెండెంట్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో డాక్టర్ అబ్దుల్ కలాం కమిటీ ముఖ్యులు గోల్డ్ స్మిత్ ముజీబ్ , బిఎస్‌యన్‌యల్ సందాని, రహీం ,అసదుల్లా ఉన్నారు.

సమగ్ర వార్షిక ప్రణాళిక సిద్ధం

ప్రజాశక్తి-కందుకూరు :ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని సమగ్ర వార్షిక ప్రణాళిక సిద్ధం చేయాలని మండల విద్యా శాఖాధికారులు ప్రసాదరావు, కె సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అభివద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు.వారు మాట్లాడుతూ 2024-25, 2025-26లలో పాఠశాల అభివద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు విద్యార్థుల ప్రగతికి అవసరమైన వార్షిక ప్రణాళికలను జాగ్రత్తగా తయారు చేయాలని సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్లు ఎంవి మాల్యాద్రి, ఎంవి రమణారెడ్డి అభివద్ధి ప్రణాళికలు గురించి ప్రధానోపాధ్యాయులకు సవివరంగా వివరించారు.

అమలు కాని మద్య నిషేధం హామీ

ప్రజాశక్తి-కందుకూరు :ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విడతల వారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని వాగ్దానం చేసి ఐదేళ్లు కావస్తున్నా ఆ వాగ్దాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కల్తీ మద్యం సేవించి వేలమంది పేదప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. అవి ప్రభుత్వ హత్యలుగా భావించివారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత జగన్ ప్రభుత్వంపై ఉందన్నారు.

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఉలవపాడు :ఉలవపాడులలో 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా శ్రీ సాయి ఒలంపియాడ్ పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులను సాంస్కతిక, వివిధ పోటీల్లో పాల్గొని 41 మంది విజేతలుగా నిలిచి పాఠశాల కీర్తిని చాటారని కరెస్పా ండెంట్ శేషమ్మ తెలిపారు. వారందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమం నిర్వా హకులు గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావుకు పాఠశాల తరపున కతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణంలోని 15వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ ఎలా ఉన్నారు ? మీ ఇబ్బందులేమిటి ? ప్రభుత్వ పథకాలు సరిగా అందుతున్నాయా, లేదా అడిగి తెలుసుకున్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, వద్దులు, మహిళలు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, బాషా, హసీమ్, రసూల్, గౌస్ బాషా, రియాజ్, అమీరుల్లా బాబు, షఫీ, నయూమ్, మాబాషా, వలీబాషా ఉన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఉలవపాడు : స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు, రమణయ్య ఆధ్వర్యంలో మంగళవారం నాడు కాఫీ విత్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ నిర్వహించారు. ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ మం డలంలోని 16 సచివాలయం ఎడ్యుకేషన్ మెంబర్లు, హెల్పర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

నెల్లూరు అర్బన్ :నెల్లూరు నియోజకవర్గంలోని 30వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుంచి 250 మంది టిడిపి మద్దతుదారులు వైసిపి నేత వైవి రామిరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. భారీ ర్యాలీగా బయలుదేరిన టిడిపి మద్దతుదారులు ఎంపీ కార్యాలయానికి చేరుకున్నారు. వారిని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తమ నాయకత్వంపై విశ్వాసంతో వైఎస్ఆర్సిపిలో చేరేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామన్నారు. వైసిపిలో చేరినవారిలో చెరుకుపల్లి పద్మ, బీబీజాన్, విజయ, నర్మదా నందకిషోర్, అశోక్, కష్ణ, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, రమణయ్య సంపూర్ణ ప్రసాద్ ప్రసన్న, సిరి తదితరులతోపాటు 250 మంది ఉన్నారు. నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు ఉన్నారు. నెల్లూరులోని కొండాయపాలెం గేట్ సమీపంలో నిర్మాణదశలో ఉన్న బీసీ భవన్ నిర్మాణ అంశం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరుకు కషి చేస్తానని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి హామీనిచ్చారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం బీసీ జిల్లా సంక్షేమ సంఘం నాయకులు నెల్లూరు ఎంపీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఆయన వారికి హామీనిచ్చారు. జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీహరిరావు, ఉపాధ్యక్షులు ఎస్కే సలీం, జనరల్ సెక్రెటరీ చిలకపాటి మాలాద్రి ఉన్నారు.

అందు బాటులో ఎరువులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు పి అనసూయ తెలిపారు. ప్రయివేటు డీలర్లు దగ్గర యూరియా 450,డి ఎపి182,ఎంఒపి 28, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 195 , అమ్మోనియం సల్ఫేట్ 208 అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు 780 టన్నులు అందుబాటులో ఉన్నాయ న్నారు. రైతు భరోసా కేంద్రాలలో యూరియా 350,డిఎపి 218, అన్ని రకాల ఎరువులు 85 టన్నులు నిల్వ వున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు రైతులు పొగాకు,శనగ, మిరప పంటలు వేసుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతులు సకాలంలో ఎరువులు పొంది సద్వినియోం చేసుకోవాలని కోరారు.

'టిఆర్ఆర్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు :టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల 3వ సంవత్సర బిఎ విద్యార్థి కె రాజేంద్ర ఈనెల17 తేదీన నిర్వహించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటి రెజ్లింగ్ (97 కెజి) విభాగంలో టీమ్ సెలక్షన్స్ లో విజయం సాధించి యూనివర్సిటి టీమ్ కు ఎంపికయ్యాడు. ఆ విద్యార్థి ఈనెల 25 నుండి 28 వరకు కాలికట్ యునివర్సిటీ లో నిర్వహించబడు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరుపున ప్రాతి నిధ్యం వహించనున్నాడు. కళాశాల విద్యార్థినులు కె అశ్వని ,పి మానస జూనియర్ నేషనల్ హ్యాండ బాల్ టీమ్‌కు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికైంది. ఈ విద్యార్థిని వచ్చే నెలలో లడక్ లో నిర్వహించు జాతీయ జూనియర్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఆ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ యం రవి కుమార్, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పి. రాజగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు నరేంద్ర , ఫిజికల్ డైరక్టర్, కె.ఆర్. కరుణ కుమార్ , డాక్టర్ కె వి పద్మావతి అభినందించారు.

మత్తుకు బానిస కావొద్దు : కలెక్టర్

నెల్లూరు :మత్తుపదార్థాలకు అలవాటుపడిన జీవితా లను సర్వనాశనం చేసుకోవద్దని కలెక్టర్ ఎం హరి నారాయణ, ఎస్ పి డాక్టర్ కె తిరుమలేశ్వర రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఎన్‌సిఒఆర్‌డి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు మరింత సమన్వయంతో పని చేయాలని, జిల్లాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలన్నారు. డి ఎం హెచ్ ఒ, జిల్లా ఎస్ సి వెల్ఫేర్, డి ఇఒ, టెర్రీటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, కంدు కూరు సబ్ కలెక్టర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం



నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదస్థాయిలో ఉన్నా గానీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో విఆర్.కోట నుంచి విశ్వనాధపురం వెళ్లే రోడ్డుకు రెండు వైపులా విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. ఒక వైపు స్తంభాలు ఒరిగిపోయి ప్రమా దస్థాయిలో ఉన్నాయి. దీంతో ఆ మార్గం నుంచి వెళ్లే ప్రజలు ఆందోళన చెందు తున్నారు. వ్యవసాయ పనులు జరిగే సమయంలో రైతులు కూలీలు భయాందోళన చెందు తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఒరిగి పోయిన స్తం భాలను సరిచేయాలని, ప్రమా దాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచితంగా మందులు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : ఏక్తా యాంటీ కరెప్షన్ ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రటరీ కె అబ్దుల్ రహెమాన్ జిల్లాకు వివిధ రకాల మందులు సరఫరా చేశారు. వాటిని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, సెక్రటరీ జి మోహన్ ఆధ్వర్యంలో చాణిక్యపురి మసీద్ సెంటర్‌లో వైద్యుల సమక్షంలో 300 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ మాదాల రాజేష్ (చిల్డన్ స్పెషలిస్ట్,) డాక్టర్ మారం సుధాకర్ సమక్షంలో మందులను ఉచితంగా అందజేశారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్యాస్ట్రబుల్ నివారణకు మందులు

ప్రజాశక్తి-నెల్లూరు : యాంటాసిడ్ సమస్యతో బాధపడే వారు త్వరితగతిన ఉపశమనం పొందేందుకు ఈనో పౌండర్ మార్కెట్‌లో లభిస్తుండేది. గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్న వారికి మరింత చేరువుగా ఉండేందుకు వీలుగా 'ఈనో చూవీ' బైట్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మార్కెటింగ్ హెడ్ అనురితా చోప్రా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోఓ ప్రముఖ హోటల్‌లో హెలియన్ (గతంలో స్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్) సంస్థ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యాంటాసిడ్ సమస్యతో బాధపడే వారు నమిలేందుకు, చప్పరించేందుకు అనుకూలమైన యాంటాసిడ్ బట్స్ రెండు ఫ్లేవర్స్‌లో మార్కెట్‌లో లభ్యమౌతున్నాయన్నారు.

నూతన విద్యుత్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లూరు :రైతులకు నాణ్యమైన వద్యుత్ అందించడానికి మండలంలోని పొట్లూరులో 3/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రాన్ని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర రెడ్డి మంగళ వారం ప్రారంభించారు. 2.05 కోట్ల వ్యయంతో నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రం ద్వారా పొట్లూరు, చెమిడిదిపాడు, పాజర్ల, స్వర్ణజపురం, ఆర్సి అగ్రహారం, అడవి రాజుపాలెం ,అమ్మవారిపాలెం గ్రామానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటానికి వీలు కలిగిందని ఎంఎల్‌ఎ తెలిపారు. వోల్టేజి సమస్య లేకుండా వ్యవసాయ మోటారు, పంపు సెట్లలకి విద్యుత్ సరఫరా నిరాకటంగా సాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్‌ఇ సత్యనారాయణ, డి వెంకటేశ్వర్లు, ఈ ఈ వీరయ్య, స్థానిక ఎ ఈ శ్రీనివాసులు, జడ్పిటిసి బాపి రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కాపులూరి కష్ణ, గాజుల కిషోర్ ,పొట్లూరు గ్రామ ఉపసర్పంచి పులిపాటి ఈశ్వరయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

'మళ్లీ జగనే సిఎం కావాలి' : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ పరిధిలోని శ్రీరామ కాలనీ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి వర్గాల ప్రజల వద్దకు సంపూర్ణంగా చేరాలనే ఆశయంతోనే కుల గణనం చేపట్టారని తెలిపారు. జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, జనార్ధన స్వామి ఆలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడారు. అనంతరం ఎర్రగుంట పాలెం రామాలయం వద్ద వైసిపి జెండాను అధ్యక్షుడు షేక్ రఫీ ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పకర్దీన్ ఆలీ అహ్మద్, యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి, సచివాలయం కన్వీనర్లు డి.ఆదిలక్ష్మి, షేక్ హఫీజ్, అడ్మిన్ సెక్రటరీ చేవూరి సురేంద్ర ఉన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

తోటపల్లిగూడూరు :కల్వర్టు నిర్మాణంపై నిర్లక్ష్యం వహించిన రియల్టర్ టిడిపి ఆందోళన నేపథ్యంలో స్పందించాడు. కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టారు. మండలంలోని చింతోపు-పేడూరు లింకురోడ్డు ప్రాంతంలో తేజు డెవలపర్ రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఓ వెంచర్ నిర్మిస్తున్నారు. ఈ వెంచర్ కు వచ్చే ప్రధాన మార్గాన్ని వెడల్పు చేసే ఉద్దేశ్యంతో ఇరిగేషన్ కాలువపై ఉన్న కల్వర్టును కూల్చివేసి దాని స్థానంలో కొత్త కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టకుండా అసంపూర్తిగా వదిలేశారు. అసంపూర్తిగా వున్న ఆ కల్వర్ట్‌లో రెం డు రోజుల కిందట ఓ ట్రాక్టర్, ఓ గేదె ప్రమాదానికి గురయ్యాయి. దాంతో చింతోపు గ్రామానికి చెం దినటిడిపి నాయ కులు పైనం కోటేశ్వరరావు సా రథ్యంలో గ్రామస్థులు 20న ఆందోళన చేపట్టారు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారి కల్వర్ట్ పనులు ప్రారంభించారు.

రికార్డులు తనిఖీ

కందుకూరు :ఉద్యోగులు, పింఛన్‌దారులకు బిల్లులను చేస్తామని జిల్లా ట్రెజరీ అధికారి డి. గంగాద్రి తెలిపారు. కందుకూరు ఉప ఖజానా శాఖ కార్యాలయంలో వార్షిక తనిఖీలో భాగంగా ఆమె మంగ ళవారం తనిఖీలు చేపట్టారు. ఏ టి ఓ ఎస్ ప్రగతి, ఎస్ టిఓ జి . విజ య కుమార్, సిబ్బంది పి. మల్లికార్జున రావు, టి. ఎలిజ్ బెత్ రాణి, సిహెచ్ జగదీష్ బాబు, ఎం జిందాస్ మధర్ వలి ఉన్నారు.

వలంటీర్లకు సూచనలు

ఉలవపాడు : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా వలంటీర్లకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిఇఒ ఎల్ చంచమ్మ పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలో ప్రతి సచివాల నుండి ఎక్కువమంది క్రీడాకారులను ఆన్లైన్ లో నమోదు చేయించే బాధ్యత వాలం టీర్లదేనని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వరకు క్రీడా కారుల రిజిస్ట్రేషన్ ఉంటు ందని, రిజిస్టర్ అయిన క్రీడాకా రులకు డిసెంబర్ 10వ తేదీ నుండి రెండు రోజులు పాటు సచివాలయ వారిగా క్రీడలు జరుగుతాయన్నారు. ఎంఇఓ రమణయ్య మాట్లాడారు. ఫిజికల్ డైరెక్టర్ పోగుబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ విధులు ఎలా నిర్వహించాలి సూచనలు చేశారు. పిడీలు రమాదేవి, పికిలి శ్రీనివాసరావు ఉన్నారు.

ఎప్పటికప్పుడు సరి చూడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: అన్ని తరగతుల విద్యార్థుల వర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు సరి చూడాలని మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి ఉర్దూ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే తక్కువగా ఉన్నవని, ప్రత్యేక తరగతులు,శిక్షణ ఇచ్చి వారి తరగతిస్థాయి సామర్థ్యాలను పెంచాలన్నారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలిస్తూ కొంతమంది విద్యార్థుల వర్క్ బుక్స్ సరి చూడకపోవడంతో అన్ని తరగతుల విద్యార్థుల వర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు సరి చూడాలని, విద్యార్థులు వర్క్ బుక్స్ లో ఎక్కడైతే తప్పులు రాశారో అక్కడ సరి చూసి వాటిని ఆ సమస్య, సందర్భం గురించి వివరించాలన్నారు. పాఠశాలలో ఖాళీగా గదులు ఉండడంతో మధ్యాహ్న భోజనాన్ని అక్కడే తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలాన్ని తన సొంత నిధులు రూ.15వేలు వెచ్చించి విద్యార్థుల ఆట స్థలం గా తయారుచేసిన ప్రధానోపాధ్యాయులు కరీంని అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఎంఇఒ

గ్రామాలలో రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు, ఎస్.వి. పాలెం గ్రామంలో ఆత్మవారి సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఆర్.బి.కె స్థాయిలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి ఈ. శైలజ కుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో 120 రోజుల కాల పరిమితి కలిగిన ఎన్ఎల్ఆర్-34449,3354 ,40024, 3238, కె ,ఎన్, ఎం 1638, 733, పి.ఎన్ఆర్,15048 రకాలను సాగుచేసుకోవాలని తెలిపారు. విత్తనం కొన్న వెంటనే మొలక శాతం నిర్ధారించుకోవాలని, విత్తనం విత్తే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె. కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వరి పంటలో ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు ప్రవర్ధన జీవన ఎరువుల ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రవర్ధన జీవన ఎరువులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి జి. మధురిమ నీటి యాజమాన్యం బురద పదునులో నాట్లు వేసుకొని తరువాత నీరు వారం రోజుల వరకు 5 సెం.మీ పెట్టుకోవాలని. తదుపరి దుబ్బు చేయటం పూర్తయ్యేవరకు పొలంలో పలుచగా అంటే 2-3 సెం.మీ., చిరుపొట్ట దశ నుండి గింజ గట్టి పడే వరకు సుమారు 5 సెం.మీ. నీటి మట్టం ఉండాలని. కోతకు 7-10 రోజుల ముందుగా నీటిని నెమ్మదిగా తగ్గించి ఆరబెట్టాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎస్. విజయ లక్ష్మి మాట్లాడుతూ కాండం తొలిచే పురుగు యాజమాన్యానికి ప్రధాన పొలంలో గుళికల మందులు వాడితే ఖర్చు ఎక్కువవుతుంది గనుక, నారు పోసే వారం రోజుల ముందు ఎకరాకు సరిపడే నారుమడికి 800 గ్రా. ల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా 600 గ్రా.ల ఫిప్రోనిల్ 0.3జి గుళికలు వేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, వి.ఏ.ఏలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారి

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి షేక్ నజీర్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని కరటంపాడు జెడ్పీ హైస్కూల్లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వాణిశ్రీ శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాల కొండరాయి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ నజీర్ బాషా మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు 18 సంవత్సరాలు నిండకుండా బాలికలు, 21 సంవత్సరాలు బాలురకు నిండకుండా వివాహాలు చేసుకోవడం తల్లిదండ్రులు బలవంతంగా చేయించడం సామాజిక నేరం అని తెలిపారు. చేయడం వలన బాలికలు ఎక్కువగా ఆరోగ్య సమస్యలు దాంపత్య సమస్యలు కుటుంబ కలహాలు ఎక్కువగా మాత శిశు మరణాలు జరుగుతున్నాయని అందువలన వారి తల్లిదండ్రులు కూడా ఆలోచించి బాలికలను మంచి చదువులు చదివించి వారి వ్యక్తిగతంగా స్థిరపడినప్పుడే పెళ్లిళ్ళని ఆలోచన చేయాలని సూచించారు. చిన్న వయసులో వివాహాలు చట్టరీత్యా నేరమని వారిపై కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఈ చట్టం కనీసం రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా కఠినంగా నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ 2 చలపతి, ఎస్ఎఐ కె. వెంకయ్య, ఉపాధ్యాయ బందం మోహన్ రావు, మణెమ్మ , ఎన్జీవో సిద్ధం పెంచల నరసయ్య , తదితరులున్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఉదయగిరి: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు మేధాశక్తిని పెంపొందిస్తాయన్నారు. చిన్ననాటి నుండి గ్రంథాలయంలో పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఒకప్పుడు గ్రంథాలయానికి వెళ్లాలంటే కాలినడకన వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉండేవారన్నారు. నేడు ఆ పరిస్థితులు లేకుండా విద్యార్థుల కోసం ప్రభుత్వం చక్కగా భవనం నిర్మించి పోటీ పుస్తకాలు, నవలలు, తెలుగు దినపత్రికలు, మాస పత్రికలు, క్రీడలు,ఆటల పోటీలకు ఉపయోగపడే పుస్తకాలు నేడు అందుబాటులోకి తెచ్చాయన్నారు. గ్రంథాలయాలలో చదివిన వారు నేడు ఉన్నత శిఖరాలు అధిరోహించారని మీరు కూడా ఆ స్థాయికి వెళ్లాలంటే పుస్తక పఠనం తప్పనిసరి అన్నారు. ఈనెల 14 నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు నేటితో ముగించడం కొంచెం బాధగా అనిపించినా ఎనిమిది రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నెరవేర్చినందుకు గ్రంథాలయ నిర్వాహకులు షేక్ ఫజులుల్లాకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్‌వలి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కిరణ్, హైస్కూల్ ఉపాధ్యాయులు అంజాద్ బాషా, వాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

రోగులకు కాకర్ల వైద్య సేవలు

ప్రజాశక్తి-సీతారామపురం
ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం ఎన్ఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా 182వ రోజైన మంగళవారం "సంజీవని ఆరోగ్యరథం" ద్వారా మండలంలోని నెమళ్ల దిన్నె పంచాయతీ లోని గంగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వద్ద అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు.95 మంది గ్రామస్తులకు డాక్టర్లు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 62 మంది కంటి చూపు సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 157 మంది చికిత్స తీసుకున్నారు.వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెమళ్లదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర, టిడిపి నాయకుడు ఇజ్రాయిల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఆలయ నిర్మాణాలకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలో ఆధ్యాత్మికత విరాజిల్లే విధంగా ఆలయాల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 62 దేవాలయాలకు నిధులు మంజూరయ్యాయని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో మంగవారం శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయ నిర్మాణాలకు తీసుకోవాల్సిన చర్యల గురించి దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయం ఉన్న గ్రామం ఎప్పుడూ సుభిక్షంగా ఉంటుందని, దేవాలయానికి వెళ్లి వచ్చిన వారికి మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. పలువురికి మంచి చేయాలనే ఆలోచన చేస్తారని, ఇందుకోసం ప్రతి పంచాయతీలో దేవాలయ నిర్మాణాలను చేపట్టే విధంగా చర్యలు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

తీసుకున్నామని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలో దేవాలయాల నిర్మాణాల కోసం అందరి సమిష్టి సహకారంతో కృషి చేశామన్నారు. వారం రోజుల వ్యవధిలోని 58 దేవాలయాలను గుర్తించడం జరిగిందని, దీనికి శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనంత సాగరం సోమేశ్వరస్వామి దేవాలయం, హరిస్వామి దేవాలయం, చేజర్లలోని దేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, సంగంలోని శ్రీసీతారామాలయాల నిర్మాణాలకు రూ.2.50 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆధ్యాత్మికశోభను సంతరించుకునే విధంగా చేయాలనే సంకల్పానికి సహకారం అందించిన ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, టీటీడీ పూర్వపు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ప్రస్తుత చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జిల్లాలో 99 దేవాలయాలు మంజూరైతే అందులో 80 శాతం అంటే దాదాపు 58 దేవాలయాల నిర్మాణాలకు ఆత్మకూరు నియోజకవర్గంలోనే అందచేయడం జరిగిందని, ఈ విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఆయన మన నియోజకవర్గానికి అందచేసిన ఈ నిధులతో నిర్మించే దేవాలయాలను ఆయన జన్మదినం నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం జిల్లాలో 9 స్థానంలో నిలిచి ఉందని, రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఆత్మకూరు నియోజకవర్గంలో అందరూ తమ సహకారం అందిస్తే 10 సంవత్సరాల కాలంలో జిల్లాలో ఆత్మకూరు నియోజక వర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. అంతకు ముందుగా కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డిల చిత్రపటాలకు ఎమ్మెల్యే మేకపాటి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జె. శ్రీనివాస రావు , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎ. మురళీమోహన్, వాస్తు ప్లానింగ్ అసిస్టెంట్ స్తపతి, పి సురేంద్ర శ్రీవాణి ట్రస్ట్ ఇన్‌ఛార్జ్ పి. రవికుమార్, ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, జేసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య , పట్టణ అధ్యక్షులు అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ , వైస్ చైర్మన్ లు డాక్టర్ శ్రావణ్ కుమార్ , షేక్ సర్దార్, వైసీపీ నాయకులు ఐవి రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన సభ

ప్రజాశక్తి- కోవూరు: కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అండర్ 19!17.జట్టుకు 15 మంది ఎంపికయ్యారు.ఈ మేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో జిల్లా జట్లకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు. కర్నూలు జిల్లాలోని మిలట్రీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా. రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ అండర్ 19 !17పోటీలకు ఎంపికయ్యారు.. ఈ పోటీలో కూడా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు తమపాఠశాల విద్యార్థుల్లో. దాగివున్న నైపుణ్యాలను వెలికితీసేలా కషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ దేవిక పీఈటి వెంకటసుబ్బమలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కోవూరు :మహిళా ఉరి వేసుకుని చనిపోయిన ఘటన మండల పరిధిలోని వేగూరు పల్లిపాలెంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. గండవరపు మహిత (25)అదే గ్రామానికి చెందిన థామస్(27) అనే యువకుడిని కులాంతర వివాహం చేసుకొని కొంత కాలంగా వేగూరుపల్లి పల్లి పాలెంలో నివాసం ఉంటున్నారు. థామస్ ఆటో నడుపుతు జీవనం సాగిస్తున్నారు. థామస్ మద్యానికి బానిసై రోజు తన భార్య అయిన మహితను వేధింపులకు గురిచేస్తుండేవాడు. గత రాత్రి ఇద్దరు మధ్య వాగ్వాదాలు జరిగాయి ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో మహిత ఉరి వేసుకుని చనిపోయింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ రఘునాథ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిసి రోడ్లు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని చామదల బీసీ కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని అక్కడి కాలనీవాసులు పాలకులను అధికారులను వేడుకుంటున్నారు. ఇళ్ళ ముందు నీళ్లు నిలిచి దుర్గంధం వెదజల్లుతోందని, విష జ్వరాల బారిన పడాల్సి వస్తుందని దోమల ఉత్పత్తి కేంద్రా లుగా బజార్లు మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకొని సీసీ రోడ్లు నిర్మాణం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

చంద్రబాబుకు బెయిల్‌పై హర్షం

ప్రజాశక్తి-వరికుంటపాడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకి స్కిల్ డెవలప్ మెంట్ కేసులో హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై మండల మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య మంగళవారం ఒక

టిడిపి నాయకులు వెంకయ్య

ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీని ఓడించి చంద్రబాబును సిఎం చేసేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు పై అవినీతి బురద చల్లేందుకు వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యుత్సాహంతో తప్పుడు కేసులు నమోదు చేసి అందుకు తగిన ఆధారాలను ఒక్కటి కూడా చూపించలేకపోయారని ఆరోపించారు. స్కిల్ స్కామ్ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరై కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వచ్చారన్నారు.

ఎపికి జగనే ఎందుకు కావాలంటే..

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలం చిలకపాడు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎంపీడీఓ నాగమణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయానికి ప్రభుత్వం పలు పథకాల కింద రూ.15 కోట్లను మంజూరు చేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాలు, ఏర్పాటు చేసి ప్రజలు మండల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సచివాలయంలో త్వరగా పనులు జరిగేలావాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు.పేదలకు పలు సంక్షేమ పథకాలు ద్వారా డిబిటి నాన్ డిబిటి స్కీముల ద్వారా సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు అందించిన నగదు వివరాలు లబ్ధిదారుల సంఖ్య తెలిపే సంక్షేమ డిస్ప్లే బోర్డు ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శెట్టిసముద్రం గ్రామంలో నూతన దేవాలయం నిర్మాణానికి ప్రభుత్వం నుండి రూ.10లక్షలను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు.విద్యార్థులకు అమ్మఒడి, విద్యాదీవెన, అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.2024ఎన్నికల్లో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. మండలంలో రైతులకు 122సాగునీటిబోర్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం పొలాల్లో డ్రిల్లింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, సర్పంచ్ సిద్ధం రెడ్డి రమాదేవి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, అల్లంపాడు సచివాలయ కన్వీనర్ మౌలాలి, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవులశ్రీనివాస్ యాదవ్, కల్లూరు జనార్ధన్ వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-విడవలూరు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు అవసరమో తాను చేసిన సంక్షేమ, అభివద్ధి పథకాలే చెబుతాయని కోవూరుఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రామతీర్థంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి 43 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్డులకు ప్రారంభోత్సవం చేశారు.కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ నవీన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక తనిఖీలు చేయక పోవడం గర్హనీయం

ప్రజాశక్తి-కావలి.: విద్యా శాఖలో అధికారులు మునుపటి వలె వార్షిక తనిఖీలు చేయక పోవడం గర్హనీయమని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో జిల్లావిద్యాశాఖా ధికారులు, ఉప విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో జిల్లాలోని రూరల్, అర్బన్ ప్రభుత్వ- ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలను ప్రతేడాదితప్పనిసరిగా తనిఖీ చేసేవారన్నారు. పాఠశాలల పనివేళల పాటింపు, కార్యాలయ రికార్డుల తనిఖీలతోపాటు ప్రధానోపాధ్యాయుల నుంచి ఉపాధ్యాయులందరి బోధనా సామర్థ్యాలను , సిలబస్ పాటించడం, విద్య -సహవిద్య -సాంస్కతిక, క్రీడలు ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ ఇతర విద్యా విషయిక ఉపాధ్యా యుల పనితీరును, వారి కషిని తనిఖీ చేసి , బోధన- అభ్యసన కత్యాలు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. జిల్లాలోని వివిధ సబ్జక్టు- భాషాబోధనలలో అనుభవజ్ఞులైన సీనియర్ మోస్టు ఉపాధ్యాయులను పర్యవేక్షకులుగా నియమించి మరీ, పనితీరులను నమోదు చేయాలన్నారు. తనిఖీ చివరి రోజు పానల్ మెంబర్లతో ప్రధానోపాధ్యాయ- ఉపాధ్యాయ బందాన్ని సమావేశపరచి నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పనితీరును పాటించిన, పాటించని ఉపాధ్యాయుల గురించి చెప్పి తప్పొప్పులను సరిదిద్దేవారన్నారు. గతకొన్నేళ్లుగా, వార్షిక తనిఖీలకు విద్యాశాఖ స్వస్తి పలికిందన్నారు." నాడు- నేడు " కార్యక్రమం కింద పాఠశాలల రూపురేఖలు బాగుపరచడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. ఇటీవల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆకస్మిక తనిఖీలో పాఠశాల విద్యార్థులు అరకొరగా నోట్స్ రాయడం, కనీసం చూసి చదవలేక పోవడం, అడిగిన ప్రశ్నలకు జవాబులకై తడబడడం జరిగిందని మీడియా ద్వారా తెల్సి , ఆశ్చర్యం కలిగిందన్నారు.ఇక నైనా " యాప్ ల బాధ్యతను పాఠశాల సిబ్బందికి గాక, విద్యాశాఖకే నిర్వహించి , బోధనా సిబ్బంది తమవిధులను తాము నిర్వహించడంపై దష్టి పెట్టాలని ఆకాక్షించారు.



ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు: సంక్షేమ పథకాలు అమలులో పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న విధానాన్ని చూసి ప్రజలు తమ పట్ల ఆకర్షితులయ్యారని జిల్లా కోఆప్షన్ సభ్యుడు మాగంటి శ్రీనివాసులు(సిద్ధయ్య) వైసిపి నాయకులు మాగంటి తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండలంలోని తూర్పు బోయమడుగుల సచివాలయంలో సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టిన నాటి నుంచి పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగనన్న పాలనకు ప్రజలు నిరాజనాలు సమర్పిస్తున్నారు. రానున్న ఎన్నికలలో సంక్షేమ పథకాలను, జగనన్న చేస్తున్న అభివద్ధిని చూసి ప్రజలలో ఆదరణ పెరుగుతుందని రానున్న ఎన్నికలలో తమ పార్టీ విజయం సాధించడం తథ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చేవూరు శ్రీదేవి, ఎంఎల్ఓ నారాయణ రాజు, సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, అలీ అహ్మద్, మందలపు తిరుపత నాయుడు, సర్పంచులు చల్ల కొలుసు నాగరాజు, ఎర్రమల ప్రభాకర్ రెడ్డి, కొండే పోగు దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి-ఉదయగిరి: వర్షం ప్రభావం కారణంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ జరగాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్ర మాన్ని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినట్లు తహాశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ నేడు జరగాల్సిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంకు కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో జరుగు తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు.

ప్రచారం చేస్తున్న ఎంఎల్ఎ

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కావలి: ఉదయం నుంచి ఆగకుండా వర్షం పడుతున్నా కూడా లెక్క చేయక కావలిఎం.ఎల్.ఎ.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి " "గడప గడపకు మనప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అయన గన్ మెన్ గొడుగు పడుతుండగా, మంగళ వారం 7 వ వార్డులో గడప గడపకు తిరిగితున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని విచారిస్తూ కార్యక్రమం చేస్తున్నారు. "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 190వ రోజు గత4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించి ప్రజాసమస్య లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, పొనుగోటి అనురాధ, తోట శ్రీహరి, జనిగర్ల మహేంద్ర యాదవ్, అమరా వేదగిరి సుబ్బారాయుడుగుప్తా,ఎర్ర వెంకయ్య పాల్గొన్నారు.



నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరుతుందని చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. చేజర్ల మండలంలోని పెరుమాళ్ల పాడు సచివాలయంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులతో కలిసి డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగన్నరేళ్ల వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ద్వారా లక్షల రూపాయలు చేకుర్చామని అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పునూరు గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు, జయరామయ్య నాయుడు, శ్రీధర్ నాయుడు, మస్తాన్, శ్రీహరి నాయుడు, అజ్మీర్, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు,శేకరయ్య, ఆనంద్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, గహ సారథులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

ముగిసిన కులగుణన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఉదయగిరి: రెండు రోజులు పాటు జరిగిన కులగుణన శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లకి కులగుణ న శిక్షణ తరగతులతో చేపట్టిన సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబం పూర్తి వివరాలు తెలుసుకుని ఈ యాప్ లో పొందుపరచాలన్నారు. కార్యక్రమం నవంబర్ 27 నుంచి డిసెంబర్ 3 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ ఓటింగ్ ఎక్కువ శాతం బయోమెట్రిక్ ద్వారానే నిర్వహించా లన్నారు. కార్యక్రమంలో ఎవరు స్క్రీన్ షాట్ గాని వీడియోస్ గాని తీయకూడదన్నారు. ఎనిమిది సంవత్సరాల లోపు పిల్లలు తంబు వేయాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారి

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు నగదు మంజూరు చేయించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీధర్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలు మండలాలకు సంబందించి రూ.18.63 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కావడంతో బాధితులకు ఆయన అందచేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజక వర్గంలో చేజర్ల మండలం షేక్ హిమామ్ ఖాసీం, గుమ్మా రమేష్, విజయభాస్కర్, వాకా భాస్కర్ రెడ్డిలకు రూ.10.65లక్షలు మంజూర య్యాయని వివరించారు. అదేవిధంగా సంగం మండలానికి చెందిన దుగ్గి సునందకు రూ.2లక్షలు, ఏఎస్ పేట మండలం, హసనాపురంకు చెందిన మారం గోవర్ధన్ రావుకు రూ.3.60లక్షలు, మర్రిపాడు మండలం చిలకపాడుకు చెందిన బొర్రా వెంగమ్మకు రూ.18వేలు మంజూరు, ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగులపాటి ప్రతాప్ రెడ్డికి రూ.2.20లక్షలు మంజూరు కావడంతో వారికి అందజేశారు. వైద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇలా బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నారని ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

చెక్కులు అందజేస్తున్న దృశ్యం

వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు

ప్రజాశక్తి-బిట్రగుంట:
ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల, మాదిగల సోదరుల మధ్య మంద కష్ణ మాదిగ చిచ్చు పెడుతున్నాడని అంబేద్కర్ ఇండియన్ మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీసీలను ముఖ్యమంత్రి చేయాలని ప్రతిపాదన ఉన్న బిజెపితో మీరు జత కలపడం దళితులకు ద్రోహం చేయడమే కాదా అని, తెలంగాణలో దళితులు బి, ఎస్ ,పి పార్టీ తరపున ఆర్ఎస్ ,ప్రవీణ్ కుమార్ ,ఐఎఎస్, దళిత మహిళ స్వతంత్ర అభ్యర్థిగా బర్రె లక్క శిరీష పోటీ చేస్తుంటే వారికి మద్దతు ఇవ్వకుండా మతతత్వ పార్టీ ,దళితులను చిన్న చూపు చూస్తున్న బిజెపి పార్టీకి మద్దతు తెలపడం దళిత ద్రోహం కాదా అని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు కొంగు కాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు పలకడం దళిత ద్రోహం కాదా అని అన్నారు. మందకష్ణ మాదిగ మీరు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో మాట్లాడే హక్కును తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

చోడవరంలో వైఎపి నీడ్స్ జగన్

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని చోడవరం గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి మాట్లాడుతూ జగనన్నతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కులమతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే నన్నారు. వచ్చే ఎన్నికల్లో మరల జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రంలో సంక్షేమం పాలన సాగుతుందన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఒక్క చోడవరం పంచాయతీలోని 10 కోట్లకు పైగా అభివద్ధి సంక్షేమం జరిగిందన్నారు. ఇక రాష్ట్రస్థాయిలో చెప్పాలంటే ఎంత మేర జరిగిందో అర్థమవుతుందన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రజారంజక పాలన జగనన్న చేస్తున్నా రన్నారు. వాలంటరీలు ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చేరుస్తున్నారని, ఇదే ఉత్సాహంతో మరలా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ ఎలవల మధుసూదన్, మాజీ సర్పంచ్ నన్నూరి అరోన్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, విఆర్ఓ సుకుమార్, కాకర్ల మాలకొండ రెడ్డి, సంపత్ నరసింహం , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.